క్లుప్తంగా

సింగరయ్యకు మాజీ ఎమ్మెల్యే కాసు పరామర్శ

మాచవరం: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్యను గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మే నెల 15న రాత్రి సమయంలో టీడీపీ శ్రేణులు దారికాచి సింగరయ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు దారం లచ్చిరెడ్డిపై దాడి చేసారు. ఘటనలో సింగరయ్యకు కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇటీవల సింగరయ్యకు మోకాలు రీ ఆపరేషన్ చేశారు. ఈక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, గురజాల నియోజకవర్గ నాయకుడు చింతలపూడి అశోక్‌కుమార్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జడ్పీటీసీ శివాయాదవ్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి జిలుగు నరసింహారెడ్డి, మండల నాయకులు దారం లచ్చిరెడ్డి, మద్దు ప్రసాదు, అనిల్‌కుమార్, ఎంపీటీసీలు, పలువురు సర్పంచులు, నాయకులు ఉన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు

దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ ఎంవీ అప్పారావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ క్లీన్‌నెస్ డ్రైవ్‌లో భాగంగా 9వ వార్డులో మురికి కాలువల్లో పూడికతీత పనులను శనివారం ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కమిషనర్ అప్పారావు కాలువల్లో పెరుకుపోయిన పూడిక తీశారు.

స్వచ్ఛ గురజాలకు సహకరించండి



గురజాల: ప్రతి ఒక్కరూ స్వచ్ఛ గురజాలకు సహకరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణ సూచించారు. స్థానిక నగర పంచాయతి నందు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. నగర పంచాయతి కమిషనర్ శివన్నారాయణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రెంటచింతలలో రెవెన్యూ సదస్సు



రెంటచింతల: గ్రామీణ ప్రాంతాలలో అపరిష్కృత భూ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కె.నగేష్ కోరారు. శనివారం రెంటచింతలలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో 11అర్జీలు అందినట్లు తెలిపారు.ఎంపీడీఓ కె.సరోజినిదేవి, డిప్యూటీ తహసీల్దార్ పిన్నం బ్రహ్మయ్య ఆర్‌ఐ పల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో..

దాచేపల్లి: మండలంలోని కేసానుపల్లి, తక్కెళ్లపాడు గ్రామాల్లో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెండు గ్రామాల్లో 16 అర్జీలు రైతులు అందజేసినట్లు తహసీల్దార్ వైవీ కుటుంబరావు తెలిపారు. సర్పంచ్ మీసాల బాబు, ఎంపీటీసీ చెట్టిపాగు ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్: రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని తహసీల్దార్ బత్తుల వాణి కోరారు. శనివారం మండలంలోని నాగులవరం గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. మొత్తం 31 అర్జీలు అందినట్లు తెలిపారు. దేవదాయ శాఖ ఈఓ సాంబశివరావు, ఆర్‌ఐ భాస్కర్, వీఆర్‌ఓ అంజి తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ



దాచేపల్లి: విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని కార్ప్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్‌నాథ్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సంస్థలో పనిచేసే సిబ్బందితో పాటుగా 40మంది నిరుపేదలకు నూతన వస్త్రలను శనివారం దాచేపల్లిలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ డీసీవో వినుకొండ సునీల్‌కుమార్, దివ్యాంగుల సంఘం నేత చిలుముల దుర్గారావు, పలువురు ఆర్సీవోలు, డీవోలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి వైఎస్ జగన్

- గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి
- దివ్యాంగులకు దుస్తులు బహూకరణ
- ఆరోగ్యకేంద్రాలు, ఆశ్రమాల్లో పండ్లు పంపిణీ
- వాడవాడలా ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



పిడుగురాళ్లలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మాచవరంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న కాసు మహేష్‌రెడ్డి, అశోక్‌కుమార్

దాచేపల్లి: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ రథసారథి అని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు మండలవ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకొన్నారు. నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కేక్ కట్‌చేశారు. అనంతరం నారాయణపురంలోని ఫాతిమా దివ్యాంగుల పాఠశాల విద్యార్థులందరికీ దుప్పట్లు, పండ్లు కాసు పంపిణీ చేశారు. అంజనాపురం రైల్వేగేట్ వద్ద వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దేవళ్ల రేవతితో కలిసి కేక్‌ని కాసు కట్ చేశారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, దుర్గాభవానీ కాలనీలోని ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక లైబ్రరీసెంటర్ మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముత్యాలంపాడు, కేసానుపల్లి, గామాలపాడు, పొందుగల, తంగెడ, నడికుడి, భట్రుపాలెం, శ్రీనగర్, రామాపురం, పెదగార్లపాడు, ఇరికేపల్లి, తక్కెళ్లపాడు తదితర గ్రామాల్లో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలో పార్టీ నేత డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, ఎంపీపీ కందుల జాను, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, కొమెరబత్తిన విజయ్‌కుమార్, షేక్ జాకీర్‌హుస్సేన్, దేవళ్ల రఘు, సర్పంచ్‌లు, వంగా పద్మావతి, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

దాచేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. నారాయణపురంలోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించారు. మాజీ సీఎం జగన్ 52వ పుట్టినరోజుని పురస్కరించుకుని 52మంది దాతలు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. పిడుగురాళ్లకి చెందిన బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన దాతలను మాజీ ఎమ్మెల్యే కాసు అభినందించారు. డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, వడ్డెర సంఘం విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు దేవళ్ల రేవతి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య పాల్గొన్నారు.



దాచేపల్లిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు



దాచేపల్లి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కారెంపూడిలో వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న యువత

పిడుగురాళ్లలో...

పిడుగురాళ్ల: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరయ్యారు. తొలుత జన్మదిన కేక్‌ను కాసు కట్ చేశారు. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం పార్టీ కార్యాయలంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గురజాల నియోజకవర్గ నాయకుడు డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాల శ్రీనివాసరావు, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, మున్సిపల్ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాసరావు, కాంద్రగుంట శ్రీనివాసరావు, కొక్కెర శ్రీను, కో–ఆప్షన్ సభ్యుడు శెట్టుపల్లి పూర్ణ, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్‌బాబు, ఎస్టీ కన్వీనర్ కాంద్రగుంట కన్నయ్య, మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ బచ్చే మేస్త్రీ, జంగిటి రామకోటయ్య పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రెంటచింతలలో మహానేత వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పార్టీ నేతలు

కొత్తపల్లిలో...

మాచర్ల రూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి అట్టడుగు వర్గాల అభివృద్ధికి, ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చి పరిపాలన వ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకొచ్చిన వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను మరువలేమని పార్టీ నాయకులు ఓరుగంటి జయప్రకాష్ రెడ్డి, పోతురెడ్డి కోటిరెడ్డిలు అన్నారు. శనివారం కొత్తపల్లి గ్రామంలో వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. నాయకులు ఎంపీటీసీ తేళ్ళూరి శ్రీనివాసరెడ్డి, గోగిరెడ్డి హనిమిరెడ్డి, ఆరికట్ల పున్నారెడ్డి, దశబంధవు కొండలు, ఆరికట్ల కోటిరెడ్డి, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, పాద లచ్చయ్య, జయప్రకాష్‌రెడ్డి తదితరులున్నారు.

విజయపురిసౌత్‌లో...

విజయపురిసౌత్: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మెహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తంగిరాల రామిరెడ్డి, ఇతర నాయకులు కేకును కట్ చేశారు. నాయకులు వంకాయల పాటి రామదాసు, కారే మునలయ్య, కె.అప్పలస్వామి, ఎస్‌కె మస్తాన్, బీరీన్డి రమేష్, ఇస్మాయిల్, ఫణి, స్వీట్ షాప్ సైదులు, చెన్నకేశవులు, లక్ష్మీ నారాయణ, మురళీ, ప్రశాంత్, ఆనంద్, మల్లిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతలలో...

రెంటచింతల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రెంటచింతలలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేసి మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ పి.సంపూర్ణమ్మ, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, మంచికల్లు సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, పార్టీ నేతలు మండలపు శ్రీనివాసరెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి, చంద్రారెడ్డి, కర్రా సత్యానందం, ఆరికట్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కారెంపూడిలో...

కారెంపూడి: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కారెంపూడి మండల పార్టీ నాయకులు, కేడర్ శనివారం ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి భారీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. సీనియర్ నాయకుడు షేక్ అక్బర్, కొమ్ము చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ బొమ్మిన సావిత్రి, జెడ్పీటీసీ షేక్ షఫీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, ఎంపీటీసీ షేక్ ఆరీఫ్, కిల్లా కాశి, గుండెబోయిన శివ, వేముల లింగయ్య, సయ్యద్ సాజిద్, జాన్‌పాల్ నాయక్, బత్తుల బైరాగి, కిల్లా రత్నకుమారి,ఆర్యవైశ్య సంఘ నాయకులు, మైనార్టీ యువత పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో సయ్యద్ జిలాని, సేక్ సైదా, సుభాని, మస్తాన్, బాషా, దుర్గారావు, గండ శ్రీను, చిన అంజి, సాయి తదితరులు వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఒప్పిచర్లలో జరిగిన కార్యక్రమంలో ఇరికెదిండ్ల లాజర్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘ నాయకులు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అన్నిగ్రామాల్లో వేడుకలను సంబరంగా జరుపుకొన్నారు.

వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో...

మాచర్ల: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు మేరాజ్యోతి హనుమంతునాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ..

మాచవరం: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన మాచవరంలో గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ గురజాల నియోజకవర్గ నాయకుడు చింతలపూడి అశోక్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుమారు 100 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. మిఠాయిలు, పులిహోర పంపిణీ చేసారు. జెడ్పీటీసీ శివాయాదవ్, పార్టీ జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, ఎంపీటీసీలు చిట్టిప్రోలు గురవయ్య, అనూష రామాంజినేములు, సొసైటీ మాజీ చైర్ పర్సన్ అంబటి కోటయ్య, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాద్, మాజీ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మండల నాయకులు దారం లచ్చిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మేరాజ్యోత్ హనుమంతు నాయక్, తదితరులు

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల

గురజాల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ)లు అన్నారు. స్థానిక బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశారన్నారు. తొలుత భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎస్.గాంధీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, మాజీ ఎంపీపీ వి.అమరారెడ్డి, కొమ్మినేని బుజ్జి, వేముల చలమయ్య, కో–ఆప్షన్ మెంబర్ షేక్ పీర్ అహ్మద్, దాచేపల్లి–గురజాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కలకండ అంద్రెయ్య, దేవండ్ల నీలంరాజు, డీజే నారాయణ, బొందలపాటి బ్రహ్మేశ్వరరావు, గోళ్ల సైదయ్య తదితరులున్నారు. అదేవిధంగా స్థానిక జీవీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. చాగంటి సురేష్, పుల్లారావు, సందిప్, సంపత్ శరత్ , పల్లె రమేష్ తదితరులు ఉన్నారు.



కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు యెనుముల తదితరులు

వైఎస్సార్ సీపీ ఎప్పుడూ ప్రజల పక్షమే

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా వైఎస్సార్ సీపీ ఎప్పుడు ప్రజల పక్షమేనని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలో ఏర్పాటు చేసిన పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాసు మాట్లాడారు. ప్రజల తరపున పోరాటం చేసేందుకు వైఎస్సార్ సీపీ సిద్ధంగా ఉందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దోచుకోవటం.. దాచుకోవటం తప్ప అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేశారని, ప్రజా సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోవటంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఈ ప్రభుత్వంపై వచ్చిందని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలపై ప్రశ్నిస్తామని, ప్రజల పక్షానపోరాటం చేస్తామని కాసు పేర్కొన్నారు. పార్టీ వడ్డెర సంఘం విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు దేవళ్ల రేవతి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్ సత్తార్, నాయకులు షేక్ ఖాదర్‌బాషా, మునగా శ్రీనివాసరావు, ఇమాంసా వలి, వేముల శ్రీహరి, నాళం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను సత్వరం తగ్గించాలి

పిడుగురాళ్ల: పట్టణంలోని గాంధీనగర్‌లో విద్యుత్ ట్రూఅప్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు వెనక్కి తీసుకోవాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో కరెంటు బిల్లుల దహనం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సీపీఎం మండల కన్వీనర్ తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం నూతన విద్యుత్ చట్టం తీసుకొని వచ్చి పరజలపై భారాలను మోపుతుందన్నారు. తాము అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జీలు పెంచటమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ప్రజలపై కరెంటు భారాలు మోపుతుందన్నారు. పెంచిన చార్జీలను తగ్గించని పక్షంలో మరో విద్యుత్ పోరాటాన్ని చేయాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, షేక్ బాబు, సయ్యద్ హుస్సేన్, రంజాన్‌బి, కాసీం, అల్లాబి, దాస శ్రీను, రహీం పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు, మహిళలు

ఆయుర్వేద ప్రకృతి పరీక్షలు

పిడుగురాళ్ల: పట్టణంలోని 2వ వార్డులో ప్రభుత్వ అయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ప్రకృతి పరీక్షలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వైద్యులు డాక్టర్ మేఘమాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయుష్‌శాఖ, ఎన్‌సీఐఎస్ఎం ప్రకారం ప్రకృతి పరీక్ష నిర్వహించటం జరిగిందన్నారు. ఈ ప్రకృతి పరీక్షకు సుమారు 100 మంది వరకు హాజరు అయ్యారని, వీరందరికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రకృతి పరీక్ష, దేహ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం వంటి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశామని తెలిపారు.



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మేఘమాల

విద్యతోనే సామాజిక అసమానతలు దూరం

గురజాల: సమాజంలోసామాజిక అసమానతలు విద్యతోనే దూరమవుతాయని జీవితంలో గౌరవమైన జీవితం లభిస్తుందని కార్ప్ సంస్థ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాధ్ సూచించారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం నందు శనివారం బాలబాట ఆర్గనైజర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలబాట ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య యెక్క ఆవశ్యకతను పెంచుకోవచ్చని ప్రభుత్వం అందించే అవకాశాలను దళితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆర్గనైజర్లుకు వస్త్రాలు పంపిణీ చేశారు.

రేపు బహిరంగ వేలం

రెంటచింతల: మండలంలోని సత్రశాల వద్ద నున్న గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు కొబ్బరికాయలు, పూజ సామగ్రి, లడ్డూ ప్రసాదం విక్రయించుటకు, కొబ్బరి చిప్పలు సేకరణకు, తలనీలాలు ప్రోగుచేసుకోవడానికి ఈ నెల 23న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ గాదె రామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలు దేవదాయ–ధర్మదాయ శాఖ కమిషనర్ ఆమోదంతో మధ్యాహ్నం 2 గం.లకు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు ఖచ్చితంగా ముందుగా దరావత్తు చెల్లించాలన్నారు.

ప్రజా అవసరాలపై దృష్టి పెట్టాలి

ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ

రెంటచింతల: గ్రామాలలో ప్రజల అవసరాలపై, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.సరోజినిదేవి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల కొన్ని గ్రామాలలో ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితమైన కారణంగా గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కలిసి సమష్టిగా కృషి చేసినప్పుడే గ్రామాలలో సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆయా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ పిన్నం బ్రహ్మయ్య, ఈవోపీఆర్డీ సీహెచ్ శ్రీనివాస రావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వెన్ను వెంకటేష్, ఏపీఓ జయచంద్ర, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

పిడుగురాళ్ల: మండలంలోని జానపాడు గ్రామంలోని నూతన బెతేస్థ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు వైఎస్సార్ సీపీ నాయకుడు, పల్నాడు హాస్పటల్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పాల్గొన్నారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ... దేవుడి దృష్టిలో ప్రజల అంతా ఒక్కటేనని అందరు కలిసి మెలిసి జీవించాలని ఆయన సూచించారు. అనంతరం కొవ్వొతులు వెలిగించి ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు, చర్చి నిర్వాహకులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని తిరుమల ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపాల్ సతీష్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్

‘కృష్ణవేణి’లో జాతీయ గణిత దినోత్సవం

మాచర్ల: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.శేషురెడ్డి. పాస్టర్ బిషప్ చాట్ల ఐజాక్ రాజు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.